ఈ-పేపర్ తెలుగు డైలీ | 8PM

ఇయ్యాల్టి NEWS

Local 2 Global

https://epaper.eyyaltynews.in/

గురువారం 17 సెప్టెంబర్ 2026


## హైమావతి స్కూల్‌లో విమోచన సందడి...

### జెండాకు సలాం..చరిత్రకు కలాం!

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, సెప్టెంబర్ 17:**



అంబర్ పేట ప్రేమ్ నగర్ హైమావతి పాఠశాలలో తెలంగాణ విమోచన దినోత్సవం జోష్‌గా నిర్వహించారు. జాతీయ జెండాను ఎగురవేసి.. జాతీయ గీతంతో కార్యక్రమాన్ని గౌరవంగా కొనసాగించారు. నిజాం పాలనలో జనాలు ఎదుర్కొన్న కష్టాలు.. రజాకార్ల దౌర్జన్యాలపై విద్యార్థులకు వివరించారు. అన్యాయానికి ఎదురు నిలిచిన రైతాంగం.. తిరగబడ్డ సామాన్య జనం సాగించిన పోరాట గాథలను పాఠశాల ప్రిన్సిపల్ ఆవుల నిరంజన్ విద్యార్థులకు వివరించారు. స్వేచ్ఛ కోసం ఎందరో చేసిన త్యాగాలను గుర్తు చేసుకుంటూ..ఆ పోరాట స్ఫూర్తిని భావితరాలకు తెలియజేయాలని సూచించారు. కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




**ఎమ్మెల్సీ ఓటర్లకు కొత్త ఫర్మాన్..**
**ఫారం-18 తప్పనిసరి జనాబ్!**




**ఫామ్‌హౌస్ లెక్కలు తీయాలె..**
**ఎర్రవల్లిలో రెవెన్యూ టీమ్ హడావుడి!**




**చిప్ మాత్రాలో ఇండియా జల్వా..**
**సెమీకాన్ ఇండియా 2026 షురూ!**




**దొంగతనానికి పోయి..**
**గ్రిల్స్‌లో ఇరుక్కున్నాడు!**



పబ్లిక్ గార్డెన్స్‌లో ప్రజాపాలన సభలో మాట్లాడుతున్న సీఎం రేవంత్‌రెడ్డి

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, సెప్టెంబర్ 17:** 1948 సెప్టెంబర్ 17న హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్‌లో విలీనం అయిన చారిత్రక ఘట్టాన్ని గుర్తు చేసుకుంటూ తెలంగాణలో ఇయ్యాల గురువారం సందడి నెలకొంది. ఒకవైపు కేంద్రం 'హైదరాబాద్ విమోచన దినోత్సవం'గా వేడుకలు నిర్వహిస్తే.. మరోవైపు రాష్ట్ర ప్రభుత్వం 'తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం'గా నిర్వహించింది.

# విమోచన జోష్..
# ప్రజాపాలన కిర్రాక్!

## రాచరికం ఖతం.. ప్రజా పాలన షురూ!

- ఒకే తేదీ..రెండు వేడుకలు.. చరిత్ర మాత్రం ఒక్కటే!
- నిజాం జమాన నుంచి ప్రజా పాలన వరకు..ఇదే సెప్టెంబర్ 17
- విలీన ఘట్టం.. విమోచన జ్ఞాపకం..!
- ఒక్క తేదీ.. ఎన్నో జ్ఞాపకాలు.. తెలంగాణకు స్పెషల్ దిన్!
- చరిత్ర గుర్తు.. ప్రజల మాటే ముద్దు!

**పరేడ్ గ్రౌండ్స్‌లో విమోచన జోష్!**

సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో కేంద్ర సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో జరిగిన వేడుకలకు ఉపరాష్ట్రపతి సి.పీ. రాధాకృష్ణన్ ముఖ్య అతిథిగా హాజరై అమరవీరులకు నివాళులర్పించారు. రాంజీ గోండ్, తుర్రేబాజ్ ఖాన్, కొమురం భీమ్ తదితరుల త్యాగాలను ఆయన స్మరించారు. హైదరాబాద్ విలీనంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ పాత్రను ప్రస్తావించారు.

**పబ్లిక్ గార్డెన్స్‌లో ప్రజాపాలన పండుగ!**

నాంపల్లి పబ్లిక్ గార్డెన్స్‌లో సీఎం రేవంత్‌రెడ్డి




పరేడ్ గ్రౌండ్స్‌లో విమోచనల వేడుకల్లో ఉపరాష్ట్రపతి సి.పీ. రాధాకృష్ణన్, కేంద్రమంత్రి జి.కిషన్ రెడ్డి

జాతీయ జెండా ఎగురవేసి అమరవీరులకు నివాళులర్పించారు. ప్రజల భాగస్వామ్యంతో అభివృద్ధి, సంక్షేమం, రైతు భరోసా, మహిళల ఆర్థిక సాధికారత, పేదలకు విద్య--వైద్యం, యువతకు అవకాశాలే ప్రజాపాలన పునాదులని సీఎం చెప్పారు.

**అసలు సెప్టెంబర్ 17 మాజ్రా ఏంటి?**

1948 సెప్టెంబర్ 17.. హైదరాబాద్ రాజ్యం భారతదేశంలో అంతర్భాగమైన కీలక రోజు.నిజాం పాలన నుంచి ప్రజాస్వామ్య పాలన వైపు మార్పుకు ఈ తేదీ చారిత్రక మలుపు.ఈ రోజును కొందరు విమోచన దినం, మరికొందరు విలీన దినంగా పేర్కొంటారు.కాగా.. తెలంగాణ ప్రభుత్వం ప్రజాపాలన దినోత్సవంగా నిర్వహిస్తోంది.

**చరిత్ర ఒక్కటే.. పేర్లు వేర్వేరు!**

సెప్టెంబర్ 17 పేరుపై రాజకీయ, సామాజికంగా భిన్న అభిప్రాయాలు ఉన్నా.. ఆ రోజు హైదరాబాద్ చరిత్రలో కీలక ఘట్టంగా నిలిచింది. రాష్ట్ర ప్రభుత్వ వివరణ ప్రకారం రాచరిక పాలన నుంచి ప్రజా స్వామ్య పాలనకు మార్పును ప్రజాకోణంలో గుర్తు చేసేందుకే ప్రజాపాలన దినోత్సవంగా నిర్వహిస్తున్నారు.

**రేవంత్ మాటల్లో.. తెలంగాణ పోరాట జల్వా!**

తరతరాల అణచివేత, దోపిడీ, భూస్వామ్య పెత్తందారీ విధానాలకు వ్యతిరేకంగా తెలంగాణ గడ్డ పోరాడిందని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. స్వేచ్ఛ, ఆత్మగౌరవం, హక్కుల కోసం ప్రాణాలర్పించిన యోధులకు నివాళులర్పించారు. ప్రజల హక్కులు, సమానత్వం, సామాజిక న్యాయం ప్రజాపాలనకు పునాదులని చెప్పారు.

**పటేల్ దృఢ సంకల్పం.. ప్రజల పోరాటం!**

ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్ మాట్లాడుతూ హైదరాబాద్ విమోచన పోరాటం కేవలం నాయకులకే పరిమితం కాలేదని.. ఆదివాసీలు, రైతులు, విద్యార్థులు, సామాన్యులు సైతం భాగస్వాములయ్యారని పేర్కొన్నారు. రాజకీయ విలీనం భూభాగాలను కలిపితే.. రాజ్యాంగ ప్రజాస్వామ్యం ప్రజలందరినీ ఏకం చేస్తుందని అన్నారు.అయితే..పేరు ఏదైనా.. జ్ఞాపకం ఒక్కటే..విమోచన జ్ఞాపకం..విలీన చరిత్ర.. మొత్తం ప్రజాపాలన సంకల్పం..ఇదే సెప్టెంబర్ 17 స్పెషల్.. జనాబ్.. చరిత్రను గుర్తు చేసుకుంటూ.. ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుం టూ.. తెలంగాణ ముందుకు పోవాలె!

## అంబర్‌పేట్‌లో బీజేవైఎం విమోచన జోష్..

### జాతీయ జెండాకు దిల్ సే సలాం!

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, సెప్టెంబర్ 17**




తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా అంబర్‌పేట్ సీపీఎల్ మెయిన్ రోడ్ వద్ద జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు కొత్తిమీర ప్రేమ్‌రాజ్ యాదవ్, సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటాలకు పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. నిజాం, రజాకార్ల పాలనకు వ్యతిరేకంగా వీరోచితంగా పోరాడిన స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు. బీజేవైఎం నాయకుడు చంద్రకాంత్ యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు శ్యామ్‌రాజ్, రవీందర్ గౌడ్, శ్రీధర్ గౌడ్, అచ్చిని రమేష్, నాగభూషణం చారి, వనం రమేష్, రామచంద్ర గుప్తా, పెంటం రాజు తదితరులు పాల్గొన్నారు.

## బర్కత్‌పురాలో విమోచన ఖుషీ..

### మురిసిన జాతీయ జెండా !

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, సెప్టెంబర్ 17:**



బర్కత్‌పురా సిటీ కార్యాలయంలో 79వ తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. హైదరాబాద్ సెంట్రల్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు లంకల దీపక్‌రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నిజాం, రజాకార్ల నిరంకుశ పాలన నుంచి హైదరాబాద్ సంస్థాన విముక్తి కోసం ప్రాణాలర్పించిన అమరవీరుల త్యాగాలను స్మరించుకున్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ ధైర్యసాహసాల వల్లే హైదరాబాద్ భారతదేశంలో అంతర్భాగమైందని దీపక్‌రెడ్డి పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శులు ఎడెల్లి అజయ్‌కుమార్, ప్రేమ్‌కుమార్, రాష్ట్ర కార్యదర్శి బద్దం మహిపాల్‌రెడ్డి, ఉపాధ్యక్షులు కన్నె రమేష్‌యాదవ్, మోతుకుల శ్యామ్‌రాజ్, జె.ఎల్. రాహుల్‌చంద్ర, కుంబాల గంగరాజు తదితరులు పాల్గొన్నారు.



## రజాకార్ల మెడలు వంచిన దినం.. 2029ల గోల్కొండ ఖిల్లాపై బిజెపి జెండా ఖాయం: ఏడెల్లి

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, సెప్టెంబర్ 17:**

బాగ్ అంబర్‌పేట్ రెడ్ బిల్డింగ్ చౌరస్తాలో 79వ తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ సెంట్రల్ జిల్లా బిజెపి జనరల్ సెక్రటరీ ఏడెల్లి అజయ్ కుమార్ జాతీయ జెండా ఎగరేసి అస్సలు సిసలైన పక్కా హైదరాబాద్ బాత్ చెప్పారు."1947 ఆగస్టు 15న దేశానికి స్వాతంత్రం వస్తే, మనోళ్లు ఇంకో 13 నెలలు రజాకార్ల తోటి ఫైట్ చేసి ఆజాదీ గుంజుకున్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ ఖతర్నాక్ ఆపరేషన్ పోలో దింపి నిజాం గాడి మెడలు వంచిండు. కానీ ఈ కాంగ్రెస్, బిఆర్ఎస్ గాళ్లు ఎంఐఎంకి తొత్తులుగా మారి 'విలీనం', 'ప్రజాపాలన' అని బకరా చేస్తాండ్రు. 2029ల బిజెపి సర్కార్ రావడం ఖాయం, గోల్కొండ ఖిల్లాపై విమోచన దినోత్సవం సర్కారీగా జరపడం పక్కా" అని లాల్కార్ ఇచ్చిండు. చుక్క జగన్, కెంచే చంద్రశేఖర్, ఎడెల్లి బాలు, కిరణ్ తదితర కార్యకర్తలు దోస్తులంతా కలిసి జోష్‌గా హంగామా చేశారు.

## మోదీకి హోమ్‌గార్డ్స్ దువా.. ఉద్యోగ హోదా డిమాండ్!

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, సెప్టెంబర్ 17:**




ప్రధాని నరేంద్ర మోదీ బర్త్‌డే సందర్భంగా హోమ్‌గార్డ్స్ తరపున నారాయణరెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. మోదీ నాయకత్వంలో దేశం మరింత అభివృద్ధి పథంలో దూసుకుపోవాలని ఆకాంక్షించారు. ఇదే సందర్భంగా హోమ్‌గార్డ్స్ సమస్యలపై ప్రధానికి లేఖ రాశారు. స్వచ్ఛంద వ్యవస్థగా ఉన్న హోమ్‌గార్డ్స్ విధానంలో చట్టసవరణ చేసి ఉద్యోగ హోదా కల్పించాలని విజ్ఞప్తి చేశారు. పోలీసు సిబ్బందితో కలిసి అహర్నిశలు విధులు నిర్వహిస్తున్నా తక్కువ వేతనాలు, పరిమిత సౌకర్యాలతో ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. తమ సమస్యలపై ప్రధాని ప్రత్యేక దృష్టి పెట్టాలని నారాయణరెడ్డి కోరారు.

## దుర్గా నగర్‌లో గణపయ్య పూజ..

### లావణ్య శ్రీనివాస్ గౌడ్ సందడి!

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, సెప్టెంబర్ 17:**



దుర్గా నగర్‌లోని వినాయక మండపంలో గణపయ్య పూజా కార్యక్రమం భక్తిశ్రద్ధలతో జరిగింది. ఈ వేడుకలకు గోల్నాక డివిజన్ మాజీ కార్పొరేటర్ దూసరి లావణ్య శ్రీనివాస్ గౌడ్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. గణనాథుడిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొని, భక్తులతో కలిసి స్వామివారి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా మండప నిర్వాహకులు ఆమెకు ఆత్మీయ స్వాగతం పలికారు. భక్తి శ్రద్ధలతో జరిగిన పూజా కార్యక్రమంతో దుర్గా నగర్‌లో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.

## సీసీ రోడ్డు షురూ.. వాటర్ కనెక్షన్‌కు భరోసా!

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, సెప్టెంబర్ 17:**



హిమాయత్‌నగర్ డివిజన్ వీధి నంబర్ 2లో నూతన సీసీ రోడ్డు పనులు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా అపార్ట్‌మెంట్, ఇండిపెండెంట్ ఇళ్ల వాసులు తమకు వాటర్ కనెక్షన్ సమస్య కూడా ఎక్కువగా ఉందని మాజీ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్‌గౌడ్ దృష్టికి తీసుకొచ్చారు. వెంటనే స్పందించిన ఆమె అక్కడికి చేరుకుని స్థానికులతో మాట్లాడారు. జలమండలి మేనేజర్ మున్నవర్, కాంట్రాక్టర్‌ను పిలిపించి సమస్యపై చర్చించారు. ముందుగా రోడ్డు పనులు పూర్తి చేసి, సంబంధిత పర్మిషన్లు తీసుకున్న తర్వాత వాటర్ కనెక్షన్లు ఇవ్వాలని ఆదేశించారు.

## రెడ్డి సాబ్ మండపాల సందర్శన...గణపయ్యకు సలాం!

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, సెప్టెంబర్ 17:**



అంబర్‌పేట్ నియోజకవర్గంలో గణేష్ ఉత్సవాల జోష్ కొనసాగుతోంది. పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సందర్శించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. గణనాథుడి ఆశీస్సులు తీసుకుని మండప నిర్వాహకులు, భక్తులు, స్థానికులకు ఉత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం స్థానికులతో ముచ్చటించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎర్రబోలు నరసింహారెడ్డి, శ్రీరాములు ముదిరాజ్, రామారావు యాదవ్, వి. వెంకటేష్, గోవిందు, గండికోట శ్రీనివాస్, రాజుగౌడ్, సురేష్‌గౌడ్, శ్రీనివాస్‌గౌడ్, భాస్కర్ గంగాపుత్ర, యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు. అంబర్‌పేట్‌లో ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ప్రశాంతంగా కొనసాగుతున్నాయి.

# మార్కెట్ మిక్స్‌డ్ మాజ్రా.. సెన్సెక్స్ డౌన్, నిఫ్టీ అప్!

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, సెప్టెంబర్ 17:**

అమెరికా ఫెడ్ నిర్ణయాలపై ఇన్వెస్టర్ల నజర్ ఉండటంతో దేశీ స్టాక్ మార్కెట్లు గురువారం మిక్స్‌డ్‌గా ముగిశాయి. సెన్సెక్స్ 21.86 పాయింట్లు తగ్గి 74,314.59 వద్ద క్లోజ్ కాగా, నిఫ్టీ 53 పాయింట్లు పెరిగి 23,270.60 వద్ద సెటిల్ అయింది. నిఫ్టీ 23,300 దగ్గర కీలక రెసిస్టెన్స్ ఎదుర్కొంటోందని మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. ఈ లెవల్ దాటితే 23,500 దాకా జోష్ రావచ్చని అంచనా. మిడ్‌క్యాప్ 0.92%, స్మాల్‌క్యాప్ 0.76% లాభపడ్డాయి. రియల్టీ, ఆటో, మెటల్ షేర్లలో కొనుగోళ్లు జోరుగా ఉండగా.. బ్యాంకింగ్ స్టాక్స్‌లో సెల్లింగ్ ప్రెజర్ కనిపించింది. ఫెడ్ నిర్ణయం తర్వాత రూపాయిపై ఒత్తిడి ఉండొచ్చని నిపుణులు పేర్కొన్నారు.






## ఎమ్మెల్సీ ఓటర్లకు కొత్త ఫర్మాన్.. ఫారం-18 తప్పనిసరి జనాబ్!

**ఇయ్యాల్టి న్యూస్,హైదరాబాద్, సెప్టెంబర్ 17**

: తెలంగాణలో త్వరలో ఖాళీ కానున్న వరంగల్--ఖమ్మం--నల్గొండ, మహబూబ్‌నగర్--రంగారెడ్డి--హైదరాబాద్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానాలకు ఈసీ కొత్త ఓటర్ల జాబితా కసరత్తు మొదలెట్టింది. 2026 నవంబర్ 1 అర్హత తేదీగా ప్రక్రియ చేపడుతోంది. పాత లిస్టులో పేరున్నోళ్లు కూడా ఈసారి ఫారం-18తో మళ్లీ అప్లై చేయాలె. విద్యార్హత సర్టిఫికెట్ల ధ్రువీకరించిన కాపీలు జత చేయాలి. సెప్టెంబర్ 28న నోటిఫికేషన్, నవంబర్ 6 వరకు దరఖాస్తులు స్వీకరిస్తారు. నవంబర్ 25న డ్రాఫ్ట్ లిస్ట్, డిసెంబర్ 10 వరకు అభ్యంతరాలు తీసుకుంటారు. డిసెంబర్ 30న ఫైనల్ ఓటర్ లిస్ట్ విడుదల కానుంది. ఆన్‌లైన్‌లో లేదా నేరుగా, పోస్టు ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని సీఈవో కార్యాలయం తెలిపింది.

## బ్రిక్స్ తర్వాత లీడర్లకు అనారోగ్యమా..

# ఫేక్ ప్రచారానికి కేంద్రం చెక్!




**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, సెప్టెంబర్ 17:**

ఢిల్లీ వేదికగా జరిగిన 18వ బ్రిక్స్ సదస్సు తర్వాత పలువురు ప్రపంచ నేతలు అనారోగ్యానికి గురయ్యారంటూ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న ప్రచారంపై కేంద్ర విదేశాంగ శాఖ క్లారిటీ ఇచ్చింది. ఇలాంటి నిర్ధారణ లేని పోస్టులు ఫేక్, తప్పుదోవ పట్టించే సమాచారమని హెచ్చరించింది. మరోవైపు దక్షిణాఫ్రికా అధ్యక్షుడు సిరిల్ రామఫోసా అనారోగ్యంతో బహిరంగ కార్యక్రమాలకు దూరంగా ఉన్న విషయం మాత్రం నిజమే. సెప్టెంబర్ 14న బ్రిక్స్ నుంచి తిరిగొచ్చిన ఆయనకు వైద్యులు విశ్రాంతి సూచించినట్లు దక్షిణాఫ్రికా అధ్యక్ష కార్యాలయం తెలిపింది. అయితే ఆయన అనారోగ్యానికి బ్రిక్స్ సదస్సుతో సంబంధం ఉందని ఎలాంటి అధికారిక ఆధారం లేదు. చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ ఆరోగ్యంపై సోషల్ మీడియాలో వస్తున్న ప్రచారానికి మాత్రం అధికారిక నిర్ధారణ లేదు. దీంతో 'బ్రిక్స్ తర్వాత లీడర్లకు మాజ్రా' అంటూ జరుగుతున్న వైరల్ ప్రచారాన్ని నమ్మొద్దని కేంద్రం సూచించింది.



## ఫామ్‌హౌస్ లెక్కలు తీయాలె.. ఎర్రవల్లిలో రెవెన్యూ టీమ్ హడావుడి!

**ఇయ్యాల్టి న్యూస్,హైదరాబాద్, సెప్టెంబర్ 17**

:కేసీఆర్ ఎర్రవల్లి ఫామ్‌హౌస్ భూములపై రెవెన్యూ అధికారులు ఫుల్ ఫోకస్ పెట్టారు.. సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలతో మర్కూక్ మండలంలోని భూముల రికార్డులు, సర్వే నంబర్లు, యాజమాన్య వివరాలు పరిశీలిస్తున్నారు. ఫామ్‌హౌస్ పరిధిలో ప్రభుత్వ భూమి ఎంత ఉందన్న దానిపై 30 రోజుల్లో నివేదిక ఇవ్వాలని ఆదేశాలు జారీ అయ్యాయి. ప్రభుత్వ భూమి ఉన్నట్లు తేలితే నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని ప్రభుత్వం చెబుతోంది. ఇదిలా ఉంటే.. ఫామ్‌హౌస్ భూములపై ఆరోపణలను బీఆర్‌ఎస్ వర్గాలు వ్యతిరేకిస్తున్నాయి. అసలు రికార్డుల్లో ఏముంది? ప్రభుత్వ భూమి ఎంత? ఎవరి పేర్లలో ఉంది? అనే లెక్కల కోసం అధికారులు కసరత్తు చేస్తున్నారు.

## ఇరాన్‌పై అమెరికా దాడులపై షాకింగ్ రిపోర్ట్.. వార్ క్రైమ్‌కు ఆధారాలున్నాయా?

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, సెప్టెంబర్ 17:**



ఇరాన్‌పై అమెరికా దాడుల విషయంలో ఐరాస మానవ హక్కుల మండలి నియమించిన అంతర్జాతీయ ఫ్యాక్ట్ ఫైండింగ్ మిషన్ కీలక వ్యాఖ్యలు చేసింది. ఫిబ్రవరి 28న జరిగిన రెండు దాడుల్లో అమెరికా యుద్ధ నేరాలకు పాల్పడి ఉండొచ్చని భావించేందుకు సహేతుకమైన కారణాలున్నాయని తెలిపింది. ఈ దాడుల్లో మొత్తం 178 మంది పౌరులు చనిపోయినట్లు పేర్కొంది. ప్రధానంగా దక్షిణ ఇరాన్‌లోని మినాబ్ నగరంలోని ఓ పాఠశాలపై జరిగిన దాడిని మిషన్ ప్రస్తావించింది. అక్కడ 150 మందికిపైగా, వారిలో సుమారు 120 మంది చిన్నారులు మరణించినట్లు నివేదిక పేర్కొంది. పౌర ప్రాంతమని గుర్తించగలిగే స్కూల్‌పై దాడి జరిగిందని మిషన్ తెలిపింది. అయితే అమెరికా నుంచి ఈ ఆరోపణలపై తక్షణ స్పందన రాలేదు. పెంటగాన్ దర్యాప్తు కూడా ఇంకా కొనసాగుతున్నట్లు రాయిటర్స్ నివేదించింది. అందువల్ల మిషన్ వ్యాఖ్యలు తుది న్యాయస్థాన తీర్పు కాదనే విషయం గమనించాలి.

## 1000 ఎకరాల ముచ్చట ఏంది జనాబ్.. 67 ఎకరాలే అంటున్న కేటీఆర్!

**ఇయ్యాల్టి న్యూస్,హైదరాబాద్, సెప్టెంబర్ 17:**



కేసీఆర్ ఫామ్‌హౌస్ భూములపై సీఎం రేవంత్‌రెడ్డి ఆరోపణలకు బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కౌంటర్ ఇచ్చారు. గురువారం తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడిన ఆయన.. కేసీఆర్‌కు 1,000 ఎకరాల భూమి ఉందంటూ ప్రచారం చేయడం సరికాదని, 67 ఎకరాల భూమి ఉన్నట్లు ఎన్నికల అఫిడవిట్లలోనే వెల్లడించారని చెప్పారు. సీఎం వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కేసీఆర్, రేవంత్ కుటుంబాల ఆస్తులపై పుట్టినప్పటి నుంచి పూర్తిస్థాయి విచారణకు సిద్ధమని కేటీఆర్ సవాల్ చేశారు. మరోవైపు ఎర్రవల్లి ఫామ్‌హౌస్ పరిసర భూములపై ప్రభుత్వం విచారణకు ఆదేశించింది. అధికారులు 30 రోజుల్లో నివేదిక ఇవ్వాల్సి ఉంది.

## అఫిడవిట్ లెక్కలేంటీ ..కేసీఆర్ భూములపై పొంగులేటి ఫైర్!

**ఇయ్యాల్టి న్యూస్,హైదరాబాద్, సెప్టెంబర్ 17:**



కేసీఆర్ భూముల వ్యవహారంపై మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఘాటు కామెంట్స్ చేశారు. 2004 కరీంనగర్ లోక్‌సభ ఎన్నికల అఫిడవిట్‌లో కేసీఆర్ తనకు ఒక్క ఎకరం భూమి కూడా లేదని పేర్కొన్నారని గుర్తుచేశారు. మరి ఇప్పుడు వేల కోట్ల విలువైన భూములు ఎలా వచ్చాయంటూ ప్రశ్నించారు. కేసీఆర్ పుట్టుకతోనే వందల ఎకరాల భూస్వామ్య కుటుంబంలో పుట్టారన్న బీఆర్‌ఎస్ నేతల వాదనకు ఎక్స్ వేదికగా కౌంటర్ ఇచ్చారు. తెలంగాణ ఉద్యమం తర్వాత, పదేళ్ల బీఆర్‌ఎస్ పాలనలో కేసీఆర్ ఆస్తులు భారీగా పెరిగాయని అఫిడవిట్లు చెబుతున్నాయని పేర్కొన్నారు. ప్రభుత్వ, పేదలు, దళితుల అసైన్డ్ భూముల విషయంలోనూ ఆయన తీవ్ర ఆరోపణలు చేశారు. "అఫిడవిట్‌లో తప్పులా.. లేక జనాలకు అబద్ధాలా?" అంటూ ప్రశ్నించడంతో పొలిటికల్ హీట్ మరింత పెరిగింది.



## 22ఏ మాజ్రా.. కాంగ్రెస్‌ది కాదంటున్న మహేశ్ గౌడ్!

### బీఆర్ఎస్ హయాంలో భూదోపిడీ.. విచారణ జరుగుతోందన్న పీసీసీ చీఫ్

**ఇయ్యాల్టి న్యూస్,హైదరాబాద్, సెప్టెంబర్ 17:**

22ఏ భూముల పంచాయితీ కాంగ్రెస్ పార్టీ పాపం కాదని టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో భూదోపిడీ జరిగిందని ఆరోపించారు. ఈ వ్యవహారంపై ప్రస్తుతం విచారణ కొనసాగుతోందని తెలిపారు. జ్యుడీషియల్ విచారణ జరపాలా? వద్దా? అన్నది సీఎం రేవంత్‌రెడ్డి నిర్ణయిస్తారని చెప్పారు. ఢిల్లీలో ఏఐసీసీ నేతలతో భేటీకి ముందు ఆయన మీడియాతో మాట్లాడారు.తన పదవీకాలానికి మరో ఏడాది ఉందన్న మహేశ్ గౌడ్.. మంత్రివర్గ విస్తరణపై నిర్ణయం సీఎందేనన్నారు. నామినేటెడ్ పోస్టులను నెల రోజుల్లో భర్తీ చేస్తామని, త్వరలో కాంగ్రెస్ పూర్తి స్థాయి కార్యవర్గం ఏర్పాటు చేస్తామని తెలిపారు. డీసీసీ అధ్యక్షుల నియామకాన్ని కూడా త్వరలో చేపడతామన్నారు.

## మోడీ బర్త్‌డేకు వరల్డ్ లీడర్ల విషెస్.. పుతిన్ 'దోస్తీ' మెసేజ్!

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, సెప్టెంబర్ 17**



:ప్రధాని నరేంద్ర మోడీ 76వ పుట్టినరోజు సందర్భంగా దేశవ్యాప్తంగా విషెస్, ప్రత్యేక కార్యక్రమాల సందడి నెలకొంది. ఇదే టైమ్‌లో ప్రపంచ నేతల నుంచి కూడా బర్త్‌డే మెసేజ్‌లు వచ్చాయి. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తరఫున అమెరికా రాయబార కార్యాలయం మోడీకి శుభాకాంక్షలు తెలిపాయి. పుతిన్ తన సందేశంలో భారత్-రష్యా ప్రత్యేక వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని బలోపేతం చేయడంలో మోడీ పాత్రను ప్రస్తావించారు. ఇటీవల ఢిల్లీ పర్యటనలో అందించిన ఆతిథ్యానికి ధన్యవాదాలు చెబుతూ.. ఇరుదేశాల మధ్య నిర్మాణాత్మక సహకారం కొనసాగుతుందని పేర్కొన్నారు. ట్రంప్ తరఫున మోడీకి ఆరోగ్యం, ఆనందం కలగాలని అమెరికా ఎంబసీ విషెస్ తెలిపింది. మాజీ ఆస్ట్రేలియా ప్రధాని స్కాట్ మోరిసన్ కూడా మోడీకి శుభాకాంక్షలు చెప్పారు.

## చిప్ మాజ్రాలో ఇండియా జల్వా..

### సెమీకాన్ ఇండియా 2026 షురూ!



**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, సెప్టెంబర్ 17**

:ప్రధాని నరేంద్ర మోడీ గురువారం న్యూఢిల్లీలోని యశోభూమిలో సెమీకాన్ ఇండియా 2026ను ప్రారంభించారు. సెప్టెంబర్ 17 నుంచి 19 వరకు జరిగే ఈ గ్లోబల్ ఈవెంట్‌కు 52 దేశాల నుంచి 600కుపైగా కంపెనీలు, ప్రతినిధులు హాజరవుతున్నారు. ఈ సందర్భంగా మోడీ మాట్లాడుతూ.. భారత్ ఆర్థికంగా దూసుకెళ్తున్న వేళ ప్రపంచ దేశాల్లోనూ ఇండియాపై నమ్మకం పెరుగుతోందన్నారు. ఏఐ, క్వాంటమ్ టెక్నాలజీ వంటి రంగాల్లో వేగంగా అడుగులు పడుతున్నాయని తెలిపారు. మౌలిక వసతుల అభివృద్ధి కూడా జోరుగా సాగుతోందన్నారు. సిలికాన్ నుంచి పూర్తి స్థాయి సిస్టమ్స్ వరకు సెమీకండక్టర్ ఎకోసిస్టమ్‌ను బలోపేతం చేయడమే సెమీకాన్ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.

## పాక్ ఆర్మీకి అమెరికా డ్రోన్ డీల్.. ట్రంప్ కుమారుల ఇన్వెస్ట్‌మెంట్ లింక్!

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, సెప్టెంబర్ 17**



:పాకిస్తాన్ ఆర్మీ, అమెరికాకు చెందిన డ్రోన్ సంస్థతో కీలక ఎంఓయూ కుదుర్చుకుంది. ఇందులో డ్రోన్ సంబంధిత ప్రారంభ ఆర్డర్ కూడా ఉందని కంపెనీ కో-ఫౌండర్ బ్రెట్ వెలికోవిచ్ తెలిపారు. అయితే డీల్ విలువ, డ్రోన్ల సంఖ్య వంటి వివరాలను భద్రతా కారణాలతో వెల్లడించలేదు. ప్రతినిధులు పాక్ ఆర్మీ చీఫ్ ఫీల్డ్ మార్షల్ అసిమ్ మునీర్‌తో భేటీ అయి రక్షణ కొనుగోళ్లు, ఉత్పత్తి, టెక్నాలజీ, దీర్ఘకాలిక సామర్థ్యాలపై చర్చించారు. ఈ సంస్థలో డొనాల్డ్ ట్రంప్ జూనియర్, ఎరిక్ ట్రంప్‌ల పెట్టుబడులు ఉన్నాయి. విలీన సంస్థలో వారి ఇన్వెస్ట్‌మెంట్ ఫండ్‌కు 9.9 శాతం బెనిఫిషియల్ ఓనర్‌షిప్ ఉండొచ్చని అమెరికా రెగ్యులేటరీ ఫైలింగ్స్ చెబుతున్నాయి. అయితే ట్రంప్ కుమారులకు వ్యాపార కార్యకలాపాలు లేదా ఈ డీల్‌తో ఎలాంటి ప్రమేయం లేదని కంపెనీ, వారి ప్రతినిధులు చెబుతున్నారు.

## రష్యా ఆయిల్ మాజ్రా.. ఇండియా, చైనాకు అమెరికా టారిఫ్ వార్నింగ్!

### 100% వరకు టారిఫ్‌కు పవర్.. ఎనర్జీ సెక్యూరిటీపై భారత్ క్లారిటీ



**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, సెప్టెంబర్ 17**:రష్యా నుంచి ఆయిల్ కొనుగోలు చేస్తున్న ఇండియా, చైనాకు అమెరికా నుంచి కొత్త టారిఫ్ ముప్పు పొంచింది ..రష్యా, ఇరాన్‌పై ఆంక్షల బిల్లును అమెరికా హౌస్ 262--159 ఓట్లతో పాస్ చేసింది. ఈ బిల్లు చట్టమైతే రష్యా ఆయిల్, గ్యాస్ కొనుగోలు చేసే దేశాలపై 100 శాతం వరకు టారిఫ్ విధించే అధికారం అధ్యక్షుడు ట్రంప్‌కు దక్కుతుంది. అయితే టారిఫ్ వెంటనే అమల్లోకి రాదు. డెమొక్రటిక్ సెనేటర్ రిచర్డ్ బ్లూమెంటాల్.. ఇండియా, చైనా రష్యా ఆయిల్ కొనుగోళ్ల విధానం మార్చుకోవాలని సూచించారు. మరోవైపు భారత్ మాత్రం 140 కోట్ల ప్రజల ఎనర్జీ సెక్యూరిటీ తమ ఫస్ట్ ప్రైయారిటీ అని స్పష్టం చేసింది. మార్కెట్ పరిస్థితులకు అనుగుణంగా వివిధ దేశాల నుంచి ఇంధనం కొనుగోలు చేస్తామని తెలిపింది.

ట్రెండింగ్, క్రైం
ఇయ్యాల్టి NEWS
Local 2 GlobaL
https://epaper.eyyaltynews.in/



# షాలినీకి షాక్.. బిగ్ బాస్‌లో గ్రిమ్ రీపర్ జల్వా!



**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, సెప్టెంబర్ 17:**

బిగ్ బాస్ తెలుగు సీజన్ 10లో రోజుకో ట్విస్ట్‌తో హౌస్‌మేట్స్‌కు దిమ్మ తిరుగుతోంది.. తాజాగా వచ్చిన 11వ రోజు ప్రోమోలో గ్రిమ్ రీపర్స్ ఎంట్రీతో హౌస్ మొత్తం భయానకంగా మారింది. పుర్రెలు, ఎముకలు, సమాధులతో గార్డెన్ ఏరియా గుబులు పుట్టించింది. బాక్స్ తెరవడానికి ముందుకొచ్చిన షాలినీ దామేర.. దాన్ని టచ్ చేయడంతో బిగ్ బాస్ ఆమెను గ్రిమ్ రీపర్స్‌తో బయటకు వెళ్లాలని ఆదేశించినట్టు ప్రోమోలో కనిపించింది. దీంతో అందరూ ఒక్కసారిగా షాక్! ఇది నిజంగానే ఎలిమినేషనా.. లేక సీక్రెట్ రూమ్ ట్విస్టా? అసలు మాజ్రా ఏంటో తెలియక హౌస్‌లో టెన్షన్ పీక్‌కు చేరింది.



## హెబా స్టైల్‌కి ఫిదా.. సొగసులో అదుర్స్!

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, సెప్టెంబర్ 17:**

హెబా పటేల్ అంటేనే స్టైల్, సొగసుకు మరో పేరు.. తెలుగు సినిమాల్లో తన అందం, నటనతో మంచి గుర్తింపు తెచ్చుకున్న ఈ ముద్దుగుమ్మ ఫ్యాషన్‌లోనూ అదరగొడుతోంది. మోడ్రన్ లుక్స్ నుంచి ట్రెడిషనల్ డ్రెస్‌ల దాకా హెబా ఫ్యాషన్ సెన్స్‌కు ఫ్యాన్స్ ఫిదా అవుతున్నారు. 1995 జనవరి 6న ముంబైలో పుట్టిన హెబా.. సినిమాల్లోకి రాకముందు మోడలింగ్‌లో అడుగుపెట్టింది. ఆ తర్వాత నటిగా ఎంట్రీ ఇచ్చి తెలుగు చిత్రాల్లో తనకంటూ ప్రత్యేక ఇమేజ్ సంపాదించుకుంది. హెబా స్టైల్ చూసినోళ్లంతా 'వాహ్ జనాబ్.. క్యా లుక్ హై' అంటున్నారు.



## మృణ్మయి గ్లామర్ జల్వా.. లుక్ చూస్తే వావ్!

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, సెప్టెంబర్ 17:** మృణ్మయి కొల్వాల్కర్ ఫ్యాషన్ డైరీలో గ్లామర్‌కు కొదవే లేదండోయ్.. తన స్టైలిష్ అవతార్‌తో ఎప్పటికప్పుడు అందరి నజర్ తనవైపే తిప్పుకుంటోంది ఈ మరాఠీ ముద్దుగుమ్మ. మోడ్రన్ డ్రెస్ అయినా.. ట్రెడిషనల్ లుక్ అయినా మృణ్మయి స్టైల్‌లో సొగసు మస్త్‌గా కనిపిస్తది. సినిమాలు, టెలివిజన్, వెబ్‌సిరీస్‌లలో తన నటనతో గుర్తింపు తెచ్చుకున్న ఈ బ్యూటీ.. మోడల్‌గానూ తన సత్తా చాటుతోంది. ఆమె గ్లామరస్ లుక్స్ సోషల్ మీడియాలో వైరల్ అవుతుంటే ఫ్యాన్స్ మాత్రం "వాహ్ జనాబ్.. క్యా జల్వా హై!" అంటూ ఫిదా అవుతున్నారు.

## ప్రియా లుక్‌కి ఫిదా.. స్టైల్‌లో వహ్వా!

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, సెప్టెంబర్ 17**

: ప్రియా ప్రకాష్ వారియర్ అంటేనే గ్లామర్‌తో పాటు స్టైల్‌కూ ఫుల్ మార్కులు.. తన యూనిక్ ఫ్యాషన్ సెన్స్‌తో ఎప్పటికప్పుడు అందరి నజర్ తనవైపే తిప్పుకుంటోంది ఈ ముద్దుగుమ్మ. మోడ్రన్ లుక్స్ అయినా, ట్రెడిషనల్ అవతార్ అయినా ప్రియా స్టైల్‌లో సొగసు మస్త్‌గా కనిపిస్తది. మలయాళం, తెలుగు, తమిళం,

కన్నడ, హిందీ సినిమాల్లో నటిస్తూ తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంది. సోషల్ మీడియాలోనూ తన ఫ్యాషన్ ఫోటోలతో ఫ్యాన్స్‌ను ఫిదా చేస్తోంది. ప్రియా కొత్త లుక్ చూస్తే.. "అరే వాహ్ జనాబ్.. క్యా స్టైల్ హై!" అనాల్సిందే.





## డబ్బుల పంచాయితీ.. తండ్రి ప్రాణం తీసిన కత్తి!

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, సెప్టెంబర్ 17**

:సికింద్రాబాద్‌లో దారుణ హత్య కలకలం రేపింది. ముషీరాబాద్‌కు చెందిన మహ్మద్ నిజాముద్దీన్.. షేర్ మార్కెట్ ట్రేడింగ్ కోసం సుమన్‌కు రూ.50--60 లక్షలు ఇచ్చినట్లు తెలుస్తోంది. డబ్బులు తిరిగి రాకపోవడంతో ఇద్దరి మధ్య ఆర్థిక పంచాయితీ నడిచినట్లు పోలీసులు చెబుతున్నారు. సుమన్ ఇంట్లో లేకపోవడంతో అతడి తండ్రి శ్రీనివాస్‌ను టార్గెట్ చేసిన నిజాముద్దీన్.. మైలార్‌గడ్డలోని ఎవర్‌గ్రీన్ టెంట్ హౌస్ సమీపంలో కత్తితో దాడి చేసి పరారైనట్లు సమాచారం. తీవ్రంగా గాయపడిన శ్రీనివాస్‌ను స్థానికులు టీజీఎస్‌ఆర్టీసీ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందారు. చిలకలగూడ పోలీసులు కేసు నమోదు చేసి నిందితుడి కోసం ప్రత్యేక బృందాలతో గాలిస్తున్నారు. డబ్బుల పంచాయితీయే హత్యకు కారణమా.. మరో మాజ్రా ఏదైనా ఉందా అనే కోణంలో దర్యాప్తు సాగుతోంది.



## దొంగతనానికి పోయి.. గ్రిల్స్‌లో ఇరుక్కున్నాడు!

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, సెప్టెంబర్ 17: చోరీకి ఇంట్లోకి దూరిన దొంగకు మస్త్ షాక్ తగిలింది.. గుజరాత్‌లోని సూరత్ రాజారాంనగర్ సొసైటీలో ఓ ఎన్‌ఆర్‌ఐ ఇంట్లోకి చొరబడిన వ్యక్తి.. బయటకు పారిపోయే క్రమంలో వెనుకవైపు గ్రిల్స్‌లో ఇరుక్కుపోయాడు. అటు వెళ్లలేక.. ఇటు రాలేక నానా తంటాలు పడుతుండగా స్థానికులు గమనించారు. కొందరు కర్రలు, రాళ్లతో దాడి చేసినట్లు తెలుస్తోంది. ఈ దృశ్యాలకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయింది. సమాచారం అందుకున్న కపోదర పోలీసులు ఘటనపై విచారణ చేపట్టారు. సుమారు పది రోజుల క్రితం ఈ ఘటన జరిగినట్లు ప్రాథమికంగా గుర్తించారు. ఇంటి యజమాని అమెరికాలో ఉండగా.. ఇల్లు చాలాకాలంగా మూసే ఉందని, ఎలాంటి దొంగతనం జరగలేదని తెలిపారు. ప్రస్తుతం పోలీసులు వీడియో ఆధారంగా దర్యాప్తు చేస్తున్నారు.

## కీసరలో లంచం గోల.. ఏసీబీకి చిక్కిన సీఐ, ఎస్సై!

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, సెప్టెంబర్ 17**



:మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కీసర పీఎస్‌లో లంచం మాజ్రాకు ఏసీబీ చెక్ పెట్టింది.. ఓ కేసు వ్యవహారంలో సీఐ ఆంజనేయులు ఆదేశాల మేరకు రూ.5 లక్షలు లంచం తీసుకుంటుండగా ఎస్సై జ్ఞానేందర్ రెడ్డిని ఏసీబీ అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నట్లు సమాచారం. అనంతరం పీఎస్‌లో సోదాలు నిర్వహించి నగదు రికవరీ చేసి.. సీఐ, ఎస్సై ఇద్దరినీ అరెస్ట్ చేసినట్లు అధికారులు తెలిపారు. ఈ విషయం తెలిసిన కీసర, బోగారం గ్రామస్తులు పీఎస్ ఎదుట బాణాసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు. లంచాల పేరుతో ఇబ్బందులు పెట్టే అధికారులపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరారు. ఘటనపై ఏసీబీ దర్యాప్తు కొనసాగుతోంది.



## రమేశ్‌కు మళ్లీ ఊపిరి.. కోలుకుంటున్న 'గబ్బర్ సింగ్' విలన్!

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, సెప్టెంబర్ 17**

: 'గబ్బర్ సింగ్'లో అంత్యాక్షరి గ్యాంగ్ సభ్యుడిగా మెప్పించిన నటుడు రమేశ్‌కు కొంతకాలంగా హెల్త్ ఇష్యూస్‌తో చికిత్స జరుగుతోంది. సడన్‌గా వచ్చిన బ్రెయిన్ స్ట్రోక్‌తో హైదరాబాద్‌లోని అపోలో ఆసుపత్రిలో ఐసీయూలో చికిత్స తీసుకున్న ఆయన.. ఇప్పుడు క్రమంగా కోలుకుంటున్నట్టు సమాచారం. తాజాగా టీవీలో 'గబ్బర్ సింగ్'లోని తన సీన్లు చూస్తూ సరదాగా పాట పాడుతున్న వీడియో నెట్టింట వైరల్ అవుతోంది. పవన్ కళ్యాణ్ సినిమాలు చూపిస్తూ రమేశ్‌ను ఉత్సాహపరుస్తున్నట్టు తెలుస్తోంది. ఆయన అనారోగ్యం విషయం తెలిసి టాలీవుడ్ ప్రముఖులు, సహ నటులు ఆర్థికంగా, మానసికంగా అండగా నిలిచారు. త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకుని మళ్లీ తెరపై కనిపించాలని అభిమానులు, నెటిజన్లు దువా చేస్తున్నారు.

## 'రాకా'లో 37 మాజ్రా ఏంటి.. అల్లు ఫ్యాన్స్‌లో ఫుల్ క్యూరియాసిటీ!

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, సెప్టెంబర్ 17:**

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ పాన్-ఇండియా మూవీ 'రాకా'పై నెట్టింట ఫుల్ డిస్కషన్ నడుస్తోంది. తాజాగా మేకర్స్ ఎక్స్‌లో కేవలం '37' నంబర్ పోస్ట్ చేయడంతో ఫ్యాన్స్‌కు కొత్త పజిల్ దొరికినట్టయింది. అసలు ఈ 37 మాజ్రా ఏంటి? కొత్త అనౌన్స్‌మెంటా.. ఏదైనా సర్‌ప్రైజ్ అప్‌డేటా అంటూ అల్లు ఫ్యాన్స్ తెగ చర్చిస్తున్నారు. దీంతో రాకా37 హ్యాష్‌ట్యాగ్ ట్రెండింగ్‌లోకి వచ్చింది. అట్లీ డైరెక్షన్‌లో, సన్ పిక్చర్స్ భారీ బడ్జెట్‌తో తెరకెక్కిస్తున్న ఈ యాక్షన్ ఎంటర్‌టైనర్‌పై ఇప్పటికే క్రేజ్ మస్త్‌గా ది. మరి '37' వెనుక దాగిన సీక్రెట్ ఏంటో తెలియాలంటే మేకర్స్ క్లారిటీ ఇచ్చేదాకా వెయిట్ చేయాల్సిందే..




ON BEHALFOF RRR MEDIA PVT LIMITED ..2-3-606/49/4.. PATELNAGER.. AMBER PET, HYDERABAD, TELNGANA.. 500013,
EDITOR: RAMANRAJU RATHNA, RNI NO TG/2024/1093.. email:ramannews9@gmail.com..phon 9949152838, 7013794396